5

*రూపాంతరపు జీవితం*
*స్థానిక సంఘంలో*
*జీవించు జీవితమైయుంది*

# కలిసిమెలసి జీవించడం

## (అపొస్తలుల కార్యములు 2:22-47)

ఎరికో రోడ్డుమీద
కేవలం యిద్దరికే స్థలముంది,
అంతకు ఎక్కువలేదు, తక్కువ లేదు,
యేసు మరియు నీవు మాత్రమే.

ఈ పాటకు కల్పిత భావముండగా, యిది సరికానిదికూడా అయ్యింది. క్రీస్తు అందరిని తనతో సహవాసమునకు ఆహ్వానిస్తున్నారు. మరియు యిది వంకర దారి పట్టవచ్చు. క్రీస్తుతో మనకుగల వ్యక్తిగత సంబంధాన్ని నొక్కిచెప్పి, సంఘంతో మనం భాగంగా ఉండనవసరంలేదని తలంచనారంభింపవచ్చు: "నేను ఆరాధనకు ఎందుకు రావాలి? క్రీస్తుతో నేను సన్నిహితంగా ఉండడమే ప్రాముఖ్యం. ప్రభువుని నేను సంఘకూడికలో ఎలాగో అలాగే నదీతీరాన సహితం అరాధించవచ్చునని ఎవరైనా అడగవచ్చు."

క్రైస్తవ్యం ఏకాంత జీవితానికి ఉద్దేశింపబడిందికాదని క్రొత్తనిబంధన బోధిస్తుంది. ప్రభువు సంఘంలో కలిసికట్టుగా జీవించడానికి అది ఉద్దేశింపబడింది. సంఘము దేవుని నిత్యసంకల్పంలోను ఏర్పాటులోను భాగమైయున్న వాస్తవం (ఎఫెసీయులకు 3:10, 11) తన పిల్లలు కేవలం క్రైస్తవులుగా తమమట్టుకు తాము ఉండాలని ఉద్దేశించలేదని తెలుపుతోంది. వారు సంఘంలో భాగమైయుండాలని ఆయన ఉద్దేశించాడు – మరియు గ్రీకు పదం "సంఘము" అనే దానికి సభ, గుంపుకూడుట అని అర్థమిస్తుంది – అక్కడ వారు యితర క్రైస్తవులతో వారు జీవిస్తారు, వారందరు కలిసి ఆయన చిత్తం జరిగించడానికి ప్రయాసపడతారు. *క్రైస్తవుడైయుండడానికి సంఘం అవసరం లేదనేవాడు దానిని బట్టి దేవుని తీర్మానాన్ని ప్రశ్నించువాడైయుంటాడు!*

కలిసికట్టుగా ఉండడాన్ని చిత్రించే ఒక క్రొత్త నిబంధన లేఖన భాగం అపొస్తలుల కార్యములు 2:22–47.

### అలా కలిసికట్టుగా ఉండడానికి ఆధారం

యేసు వాగ్దానం చేసినట్టే పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదికి దిగివచ్చినట్టు

అపొస్తలుల కార్యములు 2 తెలుపుతుంది. పరిశుద్ధాత్మ యొక్క భౌతిక ప్రత్యక్షతలవలన జనసమూహము కూడివచ్చేలా చేశాయి. అప్పుడు పేతురు లేచి నిలిచి, అక్కడ సంభవించుతున్నది త్రాగి మత్తులైనందున జరిగినదికాదని; ప్రవక్త యోవేలు ఏమి ప్రవచించాడో దాని నెరవేర్పేనని వివరించాడు. ఆత్మయొక్క ఆ ప్రత్యక్షతలతో దేవుడు పరిశుద్ధాత్మను పంపాడు. అప్పుడు పేతురు ప్రసంగించనారంభించాడు (అపొస్తలుల కార్యములు 2:22–36).

తన ప్రసంగం యొక్క తొలిపలుకులలో తన చర్చనీయాంశమేదో పేతురు తెలిపాడు. అది: "నజరేయుడైన యేసు." దేవుని శక్తివలన యేసు అద్భుతములు చేసినట్టు పేతురు అన్నాడు (22 వచనం); తన మాటలు వింటున్న జనులచే ఆయన చంపబడ్డారు (23, 36 వచనాలు); లేఖనాలు ముందుగా తెలిపినట్టే ఆయన మృతులలోనుండి లేపబడ్డారు, మరియు అపొస్తలులు ఆయన పునరుత్థానానికి సాక్షులైయుండినట్టును (24–32 వచనాలు); నేడు పరలోకమందు హెచ్చింపబడి, ప్రభువుగాను క్రీస్తుగాను నియమింపబడినట్టు పేతురు వివరించాడు (33–36 వచనాలు).

ప్రసంగం యొక్క ఫలితం అపొస్తలుల కార్యములు 2:37లో యివ్వబడింది: "వారు ఈ మాటలు విని హృదయములో నొచ్చుకొని – సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా" పేతురు చెప్పింది వాస్తవంగా వారు నమ్మినట్టున్నారు – యేసు లేపబడ్డారని, పరలోకమందు ప్రభువుగాను క్రీస్తుగాను ఆయన మహిమపరచబడ్డారని వారు నమ్మినట్టున్నారు.

అప్పుడు మనం యిలా చదువుతాం: "–మీరు మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:38). ఆలాగున యేసు*నందు* విశ్వాసముంచిన జనులు మారుమనస్సుపొంది బాప్తిస్మం పొందవలసినదిగా ఆజ్ఞాపించబడ్డారు. ఒకడు క్రైస్తవుడు కావాలంటే యేసునందు నమ్మికయుంచి, తన పాపము విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొందాలి.

పేతురు యొక్క ప్రతిపాదనకు జనసమూహపు స్పందనను తరువాత మనం చదువుతాం (అపొస్తలుల కార్యములు 2:39–41). "వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి." ఏమి వాగ్దానం చేయబడిందో దానిని బాప్తిస్మం పొందినవారందరు పొందారని మనం నమ్మవచ్చు! (అపొస్తలుల కార్యములు 2:38). మరొక సంగతి కూడా సంభవించింది: "ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" (అపొస్తలుల కార్యములు 2:41). చేర్చబడింది దేనికి? సంఘానికి చేర్చ బడ్డారు! అపొస్తలుల కార్యములు 2:47లో ఈ గుంపుకు యిలా చెప్పబడింది "ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను." KJVలో అపొస్తలుల కార్యములు 2:47లో "సంఘము" అనే పదాన్ని వాడింది. సంఘము అనే పదం ఆది భాషలో కన్పించదు, కాని ఆ ఐడియా అక్కడ ఉంది. అదే గుంపును గూర్చి 41, 47ల్లో చెప్పబడింది, ఆ గుంపు సంఘమైయుండాలి. వాస్తవానికి, ఆ దినముననే సంఘం

ఆరంభించబడింది (అపొస్తలుల కార్యములు 11:15 చూడు).

ఇతందా మనం ఏకంగా ఉండడంతో ఏమి సంబంధం కలిగియుంది? ప్రతిదీ! మనం అదే జనం అయ్యాం: క్రైస్తవులం! అదే విధంగా మనం క్రైస్తవులమయ్యాం! అదే సువార్త ప్రకటింపబడగా మనం విన్నాం. మనం అదే విషయం నమ్మియున్నాం! అదే ఆజ్ఞలకు మనం లోబడ్డాం: మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందుడి! మనం అదేవిధంగా బాప్తిస్మం పొందాం, అదే కారణంకొరకు, “బాప్తిస్మము ఒక్కటే” అని పౌలు పిలిచేదానినే పొందాం (ఎఫెసీయులకు 4:5). మనమందరం అదే *సంఘానికి* చేర్చబడ్డాం. పౌలు దానిని యిలా అంటున్నాడు: “... యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి ...” (1 కొరింథీయులకు 12:13). బైబిలు సంబంధించి కలిసికట్టుగా ఉండడం, బైబిలు సంబంధమైన ఏకత్వం ఒకే విషయాన్ని నమ్మడం, ఒకే బాప్తిస్మానికి అప్పగించుకొనడం, అదే సంఘానికి చేర్చబడడంతో కూడినదైయుంటుంది! క్రొత్త నిబంధనలో యివ్వబడిన నమూనా ప్రకారం క్రైస్తవులం కాకుంటే, మనం ఆ కలిసికట్టుగా జీవించు జీవితమును అనుభవించలేం, క్రొత్త నిబంధన దేని గూర్చి మాట్లాడుతుందో ఆ ఒక్క శరీరమైన సంఘానికి (కొలస్సయులకు 1:18) చేర్చబడకుంటే ఏకత్వాన్ని అనుభవించలేం.

## కలిసికట్టుగా ఉండే లక్షణాలు

మొదట సంఘం యొక్క జీవితాన్ని అపొస్తలుల కార్యములు 2 వర్ణిస్తుంది (అపొస్తలుల కార్యములు 2:42-47). ఆ లేఖనం యొక్క చర్చనీయాంశం వచనం 44లో కనుగొంటామేమో: “విశ్వసించినవారందరు ఏకముగా కూడి ...” వారు కూడి యున్నది దేనిలో?

### అపొస్తలుల బోధయందలి శ్రద్ధాభక్తితో వారు ఏకంగా ఉన్నారు

సంఘమునకుచేర్చబడినవారు “అపొస్తలుల బోధయందును సహవాసమునందును, రొట్టెవిరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి.” అని అపొస్తలుల కార్యములు 2:42 అంటుంది. అపొస్తలుల బోధయందు శ్రద్ధా భక్తి కలిగి యుండడంలో ఏమి యిమిడియుంది?

అపొస్తలులు దేవుని వాక్యం ప్రకటించుతుండగా ఆలకించడంతో అది ముడి వేయబడింది. అపొస్తలులకు ప్రభువు ఏమి బోధించారో దానిని ఉపదేశించడానికి అపొస్తలులు వారి మధ్య సజీవంగా ఉండి బోధించే భాగ్యం తొలి క్రైస్తవులకు కలిగింది (మత్తయి 28:18-20). యేసును గూర్చి ఎక్కువగా నేర్చుకొనడానికి, అనుదినం, అపొస్తలుల చుట్టు ఆసక్తితో కూడుకొనడాన్ని ఊహించి చూడు.

అందరు తప్పక అలా ఉన్నారని కాదు, అపొస్తలుల బోధకు అలాటి అక్కర కనుపరచడం లేఖనాలను తాము స్వయంగా పఠించడంతో కూడ సంబంధం కలిగి ఉండవచ్చు, యేసు పాత నిబంధన ప్రవచనాలను నెరవేర్చినట్టు అపొస్తలులు మానక

బోధించారు. వారు పాత నిబంధనతో పరిచయమున్న యూదులు, తమ కాలంలో బెరయ పట్టణస్థులవలే వీరు చేయగలరు: “చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి” (అపొస్తలుల కార్యములు 17:11). మరల, వారు విన్నదానికి వ్రాయబడినదానికిని పోల్చిచూడడానికి పాతనిబంధన చుట్టలను గంటగంటకు సంప్రదించుచుతున్నట్టు నీవు ఊహించవచ్చు. నిజంగానే యేసు వాగ్దానం చేయబడిన మెస్సీయ్యాగ స్థిరపరచబడుతుంటే వారి ఆనందాన్ని గూర్చి నీవు ఊహించవచ్చు!

అది అంతమాత్రమే కాదు. అపొస్తలుల బోధపట్ల వారు కనుపరచిన శ్రద్ధా భక్తి అపొస్తులుల బోధను వెంబడించడంతో తప్పక కూడినదైయుంటుంది. క్రీస్తు అపొస్తులులద్వారా మాట్లాడుతున్నట్టు వారికి తెలుసు. అందునుబట్టి, క్రీస్తు మాటలు ఎలాగో అలాగే అపొస్తులుల మాటలు అధికారపూర్వకమైనవని వారు ఎరిగారు. గనుక వారు అపొస్తలుల బోధను ఆలకించేది కేవలం నేర్చుకొనడానికి మాత్రమే కాదు వారి ప్రభువు ఏమి చేయనాజ్ఞాపించారో దాన్ని కనుగొనడానికి వారు ఆలకించేవారు. అప్పుడు వారది చేస్తారు!

అదేవిధంగా, నేడు అపొస్తలుల బోధకు శ్రద్ధాభక్తిని కనుపరచడానికి సంఘమందు కలిసికట్టుగా ఉండవలసియుంది.

ఆ బోధయందు నీకు శ్రద్ధా భక్తియున్నట్టయితే, అపొస్తలులు ఏమి బోధిస్తున్నారో దాన్ని వినడానికి ఆతురత కలిగియుండాలి. ఒక విధంగా, ఆది సంఘంలా, నేడు మనతో అపొస్తలులు ఉన్నారు! “శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యము” క్రొత్త నిబంధనయందు వ్రాయబడి, వారి వాక్యంద్వారా అపొస్తలులు మనతో సజీవంగా ఉన్నారు (1 పేతురు 1:23). మొదటి శతాబ్దపు క్రైస్తవులవలెనే మనమును వాక్యోపదేశమునకు ఎదురుచూస్తూ ఆసక్తి కలిగియుండవద్దా? దేవుని వాక్యం ఎప్పుడు ఉపదేశింపబడినా అక్కడ మనమును ఉండనవసరంలేదా? – అది ఆదివారం ఉదయమం బైబిలుక్లాసే కావచ్చు, ఆదివారం ఉదయపు ఆరాధనయే కావచ్చు, అదివారం రాత్రి ఆరాధనయే కావచ్చు, బుధవారం రాత్రి కూడికయే కావచ్చు, లేదా సువార్త కూడికయందే కావచ్చు – ఎక్కడైనా?

మనం సొంతంగా లేఖనాలను చదవడంలో నిమఘ్నం కావద్దా? మనం మన బైబిల్లను చదవడంలో ఎంతటి ఆనందం మనకుండాలి? దేవుని వాక్యాన్ని స్వయంగా చదవడంలో శ్రద్ధాభక్తి కలిగియుంటే, తప్పు మార్గానికి నడిపించబడ డాన్ని తప్పించుకోవచ్చు, సత్యానికిని దోషానికిని ఎలా వ్యత్యాసం చేయాలో మనం నేర్చుకోవచ్చు.

పైగా, మనం అపొస్తలుల బోధకు శ్రద్ధాభక్తిని కనుపరచినట్టయితే, అపొస్తలుల ద్వారా ప్రభువు ఏమి బోధించారో దాన్ని చేయడానికి మన చాయాశక్తుల ప్రయత్నించుదాం (యాకోబు 1:22).

**ఆరాధనలో కలిసికట్టుగా ఉండడం**

అపొస్తులుల కార్యములు 2:42 ఆరాధనలోని పలు విషయాలను మాట్లాడుతుంది: సమాజకూడికలలో వాక్యం ప్రకటించడం "అపొస్తులుల బోధ" చేర్చబడుతుంది. "రొట్టెవిరుచుట" ప్రభు రాత్రి భోజనాన్ని సూచించవచ్చు. "ప్రార్థన చేయడం" బహిరంగంగా చేసే ప్రార్థన సూచించవచ్చు. "సహవాసము" అనేది ఆరాధనలో భాగంగా ఇచ్చుటకు సంబంధించినదై యుండవచ్చు. ఆ లేఖన భాగంలో తరువాత ఆరాధన ప్రస్తావించ బడింది (47 వచనం). "దేవుని స్తుతించుటలో" శిష్యులు బిజిగా ఉన్నట్టు లూకా అంటున్నాడు.

క్రైస్తవుడైయుండడానికి, మనం కలిసి ఆరాధించాలి! మనం కలిసి ఆరాధించడంలో మనం ప్రభు రాత్రి భోజనం చేస్తాం, వారంలో మొదటి దినంలో మన కానుకలను కూడా సమర్పిస్తాం, దేవుని వాక్యాన్ని ఉపదేశిస్తాం, పఠించుతాం, మనం పాడతాం, ప్రార్థించుతాం. దీనికి కనీసం వారంలో ఒక్క సారైనా కూడడం అవసరమైయుంటుంది. కాని తరచుగా కూడే కూడికలు మన తీర్మానాల మీద ఆరాధపడియుంటాయి. యెరూషలేములోని సంఘము అనుదినం కూడినట్టు కన్పిస్తుంది. "వారు ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుచు" అని మన మూలవాక్యమంటుంది (అపొస్తులుల కార్యములు 2:46). దేవాలయపు ఆవరణములో వారు కూడుకొంటూ ఉండేవారు గాని యూదులుగా ఆరాధించడానికి కాదు, క్రైస్తవులుగా ఆరాధించడానికేయని నేను తలంచుతాను. అయినప్పటికి, ప్రాముఖ్యమైన పాయింటేమంటే, అనుదినము ఆరాధనకును ఉపదేశింపబడడానికి వారు *కలిసి కొంటున్నట్టుంది.*

దీనివలన మనకు వచ్చే అర్థం ఆరాధనకు ఉపదేశానికి క్రమబద్ధంగా సంఘం *కూడవలసియుంది* – వారంలో మొదటి దినాన, మంచి ఆలోచన సలహా మేరకు యితర దినాలలో కూడ సంఘం కూడుకొనవలసి యున్నట్టయితే, సంఘం కూడుకునే ప్రతి సమయంలో సాధ్యమైనంత మట్టుకు హాజరయ్యే బాధ్యత ప్రతి క్రైస్తవుని మీద ఉంది. హెబ్రీ పత్రిక దీనిని యిలా అంటుంది:

> కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము (హెబ్రీయులకు 10:24, 25).

తాను క్రైస్తవుడైనప్పుడు ప్రభువు అతనిని ఏ సంఘమునకు చేర్చారో, దానికి వేరుగా అతడు క్రైస్తవుడైయుండవల్లపడదు – సభ – ఆ సంఘముతో అతడు వాస్తవానికి కూడు కొనకపోయినట్టయితే, ఆ సంఘంలో అతడు భాగస్వామియైనట్టు తాను భావించలేడు. ఆరాధనలో సంఘం బహు అర్థవంతమైన క్షణాలు కలసికట్టుగా ఉండిన అనుభవాన్ని వ్యక్తపరచుతుంది; ప్రతి క్రైస్తవుడు కలిసిమెలసి జీవించు జీవితాన్ని అనుభవించడానికి హాజరు కావలసియుంటుంది.

### అక్కర చూపుటకు లేక ధర్మమందు కలిసికట్టుగా

ఆది క్రైస్తవులు ఒకరిపట్ల ఒకరు చూపిన శ్రద్ధను గూర్చిన రికార్డు గమనార్హమైనది. ఇక్కడ మనం యిలా చదువుతాం: "విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారివారి అక్కరలకొలది పంచిపెట్టిరి" (అపొస్తలుల కార్యములు 2:44, 45; 4:32-35ను కూడా చూడు).

క్రొత్త నిబంధన ప్రకారం, సంఘం యొక్క ధర్మకార్యం నాటి క్రైస్తవులకే పరిమితియై యుండ కూడదు, కాని అలా జరిగించడం సంఘం యొక్క తొలి బాధ్యతయైయుంది (గలతీయులకు 6:10). ఒకరి అక్కరలను మరియొకరు తీర్చునంతగా ఒకరినొకరు చాలినంతగా ప్రేమించినప్పుడు మనం క్రీస్తు శిష్యులమని మనలను మనం నిరూపించుకుంటాం (యోహాను 13:35).

ఒక సభ్యుడు యిబ్బందిని అనుభవించుతున్నప్పుడు సంఘం అతనికి సహాయపడ ముందుకు రాగోరడం ఎల్లప్పుడు పులకరింపుగానే కన్పిస్తుంది. కుటుంబంలో ఎదురు చూడని చావు తటస్థించింది, *మరియు సంఘం అక్కడ ఉంది* - ఆహారం, స్నేహం ఆదరణ అడగకపోయినా యిస్తుంది. కారు యాక్సిడెంటులో ఒకరు గాయపడ్డారు, *సంఘం అక్కడ ఉంది* - రాత్రుల్లో గంటలకొలది అక్కడ కూర్చుండి, కుటుంబంకొరకు ప్రార్థించుతూ, ఆదరణనిస్తూ, అవసరతలను తీర్చుతుంది. ఆపరేషన్ కొరకు ఒకవ్యక్తి హాస్పత్రికి వెళ్లాడు, *అక్కడ సంఘముంది* - సందర్శించుతూ, యింటికి ఆహారాన్ని అందిస్తూ, పువ్వులను కార్డులను పంపుతూ, టెలెఫోనులో పలుకరించుతూ ఉంటుంది. అగ్ని ప్రమాదంలో జనులు తమ సొత్తును పోగొట్టుకున్నారు - *సంఘం అక్కడ ఉంది* - వెంటనే కొంత డబ్బా యివ్వడం, బట్టలను, యింటి సామాగ్రిని యివ్వడం, తాత్కాలిక వసతి కల్పించడం, కుంటుంబాన్ని తిరిగి దాని కాళ్లమీద నిలపడం జరుగుతుంది. క్రైస్తవుడు వేరొక దేశంనుండి అమెరికాకు వలసపోయాడు - లోకసంబంధమైన తన సొత్తునంతా వదలుకొని వచ్చాడు - సంఘం అక్కడ ఉంది - ఉద్యోగం కనుగొనేలా, యిల్లు కొనుక్కునేలా, తాత్కాలిక, దీర్ఘకాల సహాయం - వలస వచ్చిన కుటుంబం క్రొత్త యింటిలో స్థిరపడేవరకు చేయడం. ఇది సంభవించినట్టు నేను చూచాను! అతి శ్రేష్ఠమైన రూపంలో సంఘం కలసికట్టుగా ఉండడమైయుంది.

### సహవాసంలో కలిసికట్టుగా

రికార్డు యిలా అంటుంది: "విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమష్టిగా ఉంచుకొనిరి ... మరియు వారేక మనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి" (అపొస్తలుల కార్యములు 2:44, 46). "కలిసి ఆరాధించడానికి" వారు దేవాలయపు ఆవరణంలో ఏకంగా ఉండడం మాత్రమే గాక, "వారు యింటింట రొట్టె కూడా విరుస్తున్నారు." ఇక్కడ వారు రొట్టె విరచడానికిని 42వ వచనంలో రొట్టెవిరచడానికిని

వ్యత్యాసముంది. వచనం 42లోని సందర్భం ఆరాధన, అది ప్రభువు భోజనాన్ని సూచిస్తుండవచ్చు. వచనం 46కు సంబంధించిన సందర్భం సహవాసాన్ని సూచిస్తుంది – ఒకరి యింట మరొకరు భోజనం చేయడాన్ని సూచిస్తుంది. కేవలం ఆదివారాన మాత్రమే కాదు; యిక్కడ పాయింటేమంటే – అనుదినం వారు కలిసియున్నారు – వారి గృహములలో కూడ వారు కలిసిమెలసి యున్నారు – ఆరాధన సమయాల్లో మాత్రమే కాదు బహిరంగ స్థలాలలో వారు కూడియున్నప్పుడును; సహవాసంకొరకు వారు కలసియున్నారు.

మనం నిర్లక్ష్య పెట్టిన క్రొత్త నిబంధన సంఘమునకు ఉన్న ఒక గుణలక్షణం ఉంటే – అది సహవాసంలో కలిసి జీవించుట. ఆదివారమున సంఘం కూడుకొను భవనంలో కలిసి ఉన్నాము అన్న అనుభూతి ఉంటే, మనం కలిసికట్టుగా ఉన్నాం అంతే చాలును అని అనుకొంటాం. క్రొత్త నిబంధన క్రైస్తవులు అనుదినం కలిసియున్నారు. ప్రత్యేకించి వారు కలిసి భుజించారనేది జ్ఞాపకం ఉంచుకోవాలి. వాస్తవంగా, వారు కలిసి భుజించడం ఎంత క్రమంగాను ఎంత ప్రాముఖ్యంగా వారి క్రైస్తవ సహవాసానికి అది ఉందంటే, క్రైస్తవ్యంనుండి తొలిగిపోయినవానితో కలిసి భోజనం చేయడాన్ని ప్రత్యేకంగా నిరాకరించమంటుంది (1 కోరింథీయులకు 5:11).

ఆరాధనా సమయాలకు వెలుపల కలిసియుండడం, మన గృహములలో సందర్శించడం … కలసి భోజనం చేయడం … యివి మనం కలిసి మెలసి యుండ డానికి గురుతును కారణమునైయుంటుంది. క్రొత్త నిబంధన ఆచరణను మనం తప్పక పునరుత్థరించడానికి ప్రయాసపడాలి!

### స్వభావంలో కలిసిమెలసి యుండడం

వారు "దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి" అని లూకా మనకు తెలుపుతున్నాడు (అపొస్తలుల కార్యములు 2:46, 47) వారు ఆనందమును ఔదార్యమును అదే స్వభావంతో పంచుకున్నారు. సంఘంలో, ఈలాటి స్వభావ లక్షణాలు సభ్యులందరిచే ఎల్లవేళ్లల అభ్యసింపబడాలి. వారలా చేసినట్టయితే, "ఎక్కువమంది ప్రజలు సంఘానికి ఆకర్షింపబడతారు." అప్పటివలె యిప్పుడు, ఆనందమును ఔదార్యమును మనం ప్రదర్శించినట్టయితే, సంఘము ప్రజలందరి దయను పొందునదైయుండవచ్చు, మరోవైపు మనం ఎల్లప్పుడు తగవులు పడుతూ ఫిర్యాదు చేయువారమైయున్నట్ట యితే, జనులను మనం దూరంచేసికొన్నవారమై యుంటాం. వ్యక్తిగతమైనదియు సామూహికమైనదియునైన మన స్వభావమును బట్టి యితరులు మనలను ఎలా చూస్తారు అనేది తేడాగా ఉంటుంది.

## కలిసియుండడంవలన కలిగే ఫలితాలు

అపొస్తలుల కార్యములు 2:46, 47ను గమనించు. "శిష్యులు ప్రజలందరివలన దయపొందినవారైయున్నారు. మరియు ప్రభువు రక్షణపొందుచున్నవారిని అనుదినము

చేర్చుచుండెను." సంఘము అనుదినము అభివృద్ధి చెందుతుంది!

సంఘము యొక్క సమైఖ్యత ఫలితం కనీసం కొంతవరకు యిలాటిదై యుంటుందంటే సందేహించనవసరంలేదు. అప్పటివలె యిప్పుడును నరుడు ఒంటరిగానుండుట మంచిదికాదు! ప్రేమించి ప్రేమింపబడే స్థలంకోసం వ్యక్తులు ఎల్లవేళల వెదకుతూ ఉంటారు. వారు సంఘం కలిసిమెలసి జీవించడం వారు చూచినప్పుడు, దానితో భాగమైయుండాలని కోరుకుంటారు. గనుక క్రీస్తుని గూర్చిన సువార్తమానాన్ని సంఘ సభ్యులు ప్రకటిస్తుండగా వారి స్నేహితులు యిరుగుపొరుగువారు సువార్తకు లోబడినవారై రక్షింపబడినవారై యుంటారు. *వారు సంఘంవైపుకు ఆకర్షింపబడినవారై యివ్వబడే సందేశానికి అనుకూలమైన దృష్టి నిలిపారు ఎందుకంటె సంఘ సభ్యుల మధ్య ఐక్యతను వారు తిలకించారు.*

నేడు, సమాజంనుండి తమ్మును దూరం చేసికొన్న అధిక సంఖ్యాకులున్న లోకంలో మనమున్నాం ... వారు సభ్యులుగా మాత్రమే భావింపబడుతున్నట్టు ఫీలౌతారు ... ఒంటరి తనం విస్తరించుతూనే ఉంది! అట్టి లోకంలో, నిజమైన కలిసిమెలసి జీవించే సహవాసానికి ప్రజలు ఆకర్షితులౌతారు! వారు మార్పు చెందుతారు. సంఘం ఎదుగుతుంది! మనం కోరునంతగా సంఘం అభివృద్ధిచెందకపోవడానికి ఒక కారణం మొదట శతాబ్దంలోని సంఘంలో ప్రజలు కనుగొనిన సహవాసం వంటిది ప్రదర్శించకపోవడమే అయ్యుండ వచ్చు.

## ముగింపు

"కలిసికట్టుగా ఉండడం" నేటి ప్రపంచంలో ప్రత్యేకింపబడిన ఆదర్శంగా నిలిచిపోయింది. అయితే సంఘంలో అది సంయుక్తమైన వాస్తవంగా రూపొందింది. మన దేవుడు మనలను ఆయనతో ఒకరినిగా చేసికొన్నప్పుడు, మనలో ఒకరితోనొకరు ఏకంగా ఉండడానికి కూడా వీలుకలుగజేశాడు. యోహాను దీన్ని యిలా అంటున్నాడు: "ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల ఒకరితోనొకరము *అన్యోన్య సహవాసముగలవారమై యుందుము*" (1 యోహాను 1:7; నొక్కి చెప్పింది నాది). నిజమైన సహవాసము లేక ఒకరితో నొకరం కలిసికట్టుగా ఉండడం, క్రీస్తు యేసు ద్వారా మాత్రమే సాధ్యమౌతుంది. మరియు అది ఆయన సంఘమందు మాత్రమే కన్పిస్తుంది.